
**అధ్యక్షులు**
**డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వమందు
రెండవ సలహాదారులు



# సహోదరుడా, నేను నిబద్ధుడనైయున్నాను

ఇద్దరు సహోదరులు చిన్న శిఖరము అంచున నిలబడి అక్కడ నుండి నీలి సరస్సులోని స్వచ్ఛమైన నీటిని చూస్తున్నారు. అది ఒక మామూలు ఈత స్థలము, ఇతరులు చేసిన దానిని చూసి సహోదరులు అనేకసార్లు దూకడం గూర్చి మాట్లాడుకునేవారు.

వారిద్దరికి దూకాలని ఉన్నప్పటికీ, ఎవరూ ముందడుగు వేసేవారు కాదు. శిఖరము యొక్క ఎత్తు ఎక్కువేం కాదు, కాని ఆ ఇద్దరు బాలురు ముందుకు వంగి చూసినప్పుడు, ఆ దూరం పెరిగినట్టుగా కనబడి వారు త్వరగా ధైర్యాన్ని కోల్పోయేవారు.

చివరికి, ఒక సహోదరుడు శిఖరము అంచునకు నిర్దిష్టముగా ఒక అడుగు ముందుకు వేసాడు. ఆ క్షణములోనే అతని సహోదరుడు, "బహుశా మనము మరో వేసవి కోసం వేచియుండాలేమో" అని గుసగుసలాడాడు.

ఏమైనప్పటికి మొదటి సహోదరుని వేగము ముందుకు లాగుతోంది. "సహోదరుడా నేను నిర్ణయించుకున్నాను!" అని అతడు జవాబిచ్చాడు.

అతడు నీటిలోకి దూకి, వెంటనే ఉపరితలమునకు వచ్చి జయము పొందినట్లుగా అరిచాడు. రెండవ సహోదరుడు తక్షణమే అనుసరించాడు. తరువాత, "సహోదరుడా, నేను నిర్ణయించుకున్నాను" అని నీటిలోకి దూకడానికి ముందు చివరిగా చెప్పిన ఆ మొదటి బాలుని చివరి మాటలు: గురించి వారిరువురు నవ్వుకున్నారు.

నిర్ణయం అనేది నీటిలోకి దూకడం వంటిది. మీరు నిర్ణయించుకున్నా లేదా మీరు లేకున్నా. మీరు ముందుకు వెళ్ళినా లేక అలానే నిలుచున్నా. మధ్యలో సగము దారి అనేది లేదు. మనమందరం మన జీవితాలను మార్చేయగల నిర్ణయాలను తీసుకోవలసిన సందర్భాలను ఎదుర్కొంటాము. సంఘము యొక్క సభ్యులుగా మనలను మనము ఇలా ప్రశ్నించుకోవాలి, "నేను ముందుకు దూకుతానా లేక అంచున నిలబడతానా? నేను ముందడుగు వేస్తానా లేక నీళ్ళ ఉష్ణోగ్రతను నా కాలివ్రేళ్ళతో మాత్రమే పరీక్షిస్తానా?"

మనము తప్పులు చేస్తాము కాబట్టి కొన్ని పాపాలు చేయబడతాయి; మనము ఏమి చేయకుండా ఉన్నందువల్ల మరి కొన్ని పాపాలు జరుగుతాయి. కేవలము సువార్తకు కొంచెము నిబద్ధతగా ఉండుట వలన వైఫల్యమునకు, దుఃఖమునకు మరియు పాపమునకు లోనవుతాము. ఇది మనకు వర్తించకూడదు, ఎందుకంటే మనము నిబంధన జనులము కాబట్టి. మనము బాప్తీస్మము పొందినప్పుడు మరియు దేవుని యొక్క మందిరములో ప్రవేశించినప్పుడు దేవునితో నిబంధనలు చేస్తాము. పురుషులు యాజకత్వమునకు నియమించబడినప్పుడు దేవునితో నిబంధనలు చేస్తారు. మనము దేవునితో చేసిన ఒప్పందాన్ని నిలబెట్టుకోవడం కంటే మనకు ఏది ముఖ్యమైనది కాదు. మనమందరం పాతనిబంధనలో రాహేలును లేయాయు యాకోబుతో చెప్పిన సమాధానమును గుర్తుకు

తెచ్చుకుందాం. అది సులభమైన మరియు ముక్కు సూటిగా ఉన్న వారి నిర్ణయాన్ని చూపిస్తుంది: “దేవుడు నీతో చెప్పినట్లెల్లా చేయుము” (ఆదికాండం 31:16).

కొంచెం నిబద్ధత కలిగియున్న వారు అంతే మొత్తంలో సాక్ష్యము, సంతోషము మరియు శాంతి యొక్క దీవెనలు ఆశించగలరు. పరలోక ద్వారము వారికి కొంచెమే తెరువబడును. “ఇప్పుడు నేను 50 శాతం నిబద్ధుడనైయుండి, క్రీస్తు రెండవ రాకడలో ప్రత్యక్షమైనప్పుడు 100 శాతం నిబద్ధుడనైయుంటాను” అనుకోవడం అవివేకమే అవుతుంది కదా?

దేవునితో మనము చేసిన నిబంధనలకు కట్టుబడి ఉండటం అనేది మన పరివర్తన యొక్క ఫలం వంటిది. రక్షకునికి మరియు ఆయన సంఘమునకు కట్టుబడి ఉండటం వలన మన గుణమును కట్టును మరియు మన ఆత్మను బలపపరుచును, తద్వారా మనము క్రీస్తును కలుసుకున్నప్పుడు, ఆయన మనలను కౌగలించుకుని, “భళా నమ్మకమైన మంచి దాసుడా” అని అంటారు (మత్తయి 25:21).

చర్య మరియు ఉద్దేశము మధ్య వ్యత్యాసముంది. ఎవరైతే నిర్ణయం తీసుకోవాలని మాత్రమే ఉద్దేశిస్తారో వారు ప్రతీ మలుపునకు ఏదో ఒక సాకు చెబుతారు. ఎవరైతే నిజముగా నిర్ణయం తీసుకొనేవారు సవాళ్ళను సూటిగా ఎదిరిస్తారు మరియు “అవును, ఆలస్యం చేయడానికి అది మంచి కారణమే, కాని నేను నిబంధన చేసాను, గనుక నేను ఏమైతే నిర్ణయం తీసుకున్నానో దానిని చేస్తాను” అని తమలోతాము అనుకుంటారు. వారు లేఖనములు వెతికి, నిజాయితీగా పరలోక తండ్రి యొక్క నడిపింపును కోరతారు. వారు వారికి ఇవ్వబడిన సంఘ పిలుపులను అంగీకరించి వాటిని నిర్వర్తిస్తారు. వారు వారి సమావేశాలకు హాజరవుతారు. వారి గృహము లేక దర్శించు బోధనలు చేస్తారు.

“వాగ్దానాలు అనేవి పూర్ణ చంద్రుని వంటివి. ఒక్కసారిగా వాటిని ఎప్పుడైతే నిలబెట్టుకోమో, అవి రోజు రోజుకి తగ్గిపోతాయి” అని ఒక జర్మన్ సామెత చెబుతుంది. యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘము యొక్క సభ్యులుగా మనము శిష్యత్వ మార్గములో నడవాలని నిర్ణయించుకున్నాము. మనము మన రక్షకుని ఉదాహరణని అనుసరించాలని నిర్ణయించుకున్నాము. దేవుని యొక్క సంఘమునకు చెందిన సభ్యులందరూ వారి ఆత్మ లోతుల్లో నుండి మార్పుచెంది దేవుని యొక్క రాజ్యమును నిర్మించాలని నిర్ణయించుకొని, వారి సామర్థ్యమునకు తగినట్లు జీవించినట్లయితే ఎంతగా ఈ ప్రపంచం మంచి కొరకు దీవింపబడి, రూపాంతరము చెందుతుందో ఊహించండి.

ఏదోవిధంగా, మనమందరము నీటిని చూస్తూ నిర్ణయం తీసుకోవలసిన ప్రదేశంలో నిలిచి ఉంటాము. నా ప్రార్థన ఏమిటనగా మనము విశ్వాసము కలిగియుండి, ముందుకు నడిచి, మన భయాలను మరియు అనుమానాలను ధైర్యముగా ఎదుర్కొని, “నేను నిర్ణయించుకున్నాను!” అని మనలో మనము అనుకోవాలి.

---

**ఈ సందేశము నుండి బోధించుట**

“సువార్తను నేర్చుకునేవారికి బొమ్మలు గీయించడం ద్వారా సహాయం చేయడం ఒక పద్ధతి. బొమ్మలు గీయడం వలన వారు సువార్త కథలు మరియు సూత్రాలను ఎంతవరకు గ్రహించారు మరియు ఏవిధంగా భావించారో వ్యక్తం చేయడానికి, పరిశోధించడానికి వీలవుతుంది” (*బోధన, గొప్ప పిలుపు కాదు* (1999),166). వ్యాసాన్ని చదివి, సువార్త పట్ల నిబద్ధత అను సూత్రమును గూర్చి చర్చించడం గూర్చి ఆలోచించండి, తరువాత ఎవరైతే అలా చేయాలనుకుంటారో వారి నిర్ణయాన్ని తెలియజేసే సువార్త అంశము పై ఒక బొమ్మను చిత్రీకరించమని అడగండి. చిన్న పిల్లలకు ఏమి చిత్రీకరించాలనే దానిపై సలహాలు అవసరమవ్వచ్చు.

## యువత

## నేనివ్వగలిగినదంతా

**ఎలిస్సా హేన్సన్ చేత**

నేను వేసవిలో చేయాలనుకున్న తరగతులు, వర్క్‌షాపులు, వేసవి శిబిరము మొదలగు వాటికి ఏవిధంగా డబ్బు చెల్లించాలి అని ఒత్తిడిని పొందుతున్నాను. నేను ఏడుస్తానేమో అనుకున్నాను. దేవుని యందు నమ్మకము మరియు విశ్వాసము గూర్చి నాకు నేర్పబడినవన్నీ అప్పుడు నాకు గుర్తుకు వచ్చాయి. నేను దేవుని చేతికి పరిస్థితిని అప్పగించాలని నిర్ణయించుకున్నాను, మరియు ఇది దేవుని చిత్తమైతే, ఆయనే ఒక దారి చూపిస్తారని నమ్మాను.

తరువాత కొంతకాలానికే, మా అమ్మ గారికి నేను గత సంవత్సరం చేసిన ఉద్యోగం తాలూకా చెక్కు దొరికింది, మరియు నాకు ఆ మరుసటి రోజు నేను ఓ పోటీలో రెండవస్థానం సాధించినందుకుగాను తపాలా ద్వారా ఓ స్వల్ప నగదు బహుమతి అందింది. దేవుడు జీవించి

ఉన్నాడని, నన్ను ప్రేమించి మరియు సంరక్షించి సమకూరుస్తార నినా యొక్క గొప్ప సాక్ష్యము.

నేను నా పరలోక తండ్రి యందు మరియు నా రక్షకుని యందు ఎంతో కృతజ్ఞత మరియు ప్రేమతో నింపబడ్డాను. నేను పేలిపోతానేమో అనిపించింది! నా కృతజ్ఞతను చూపడానికి, మనసారా దేవుడిని స్తుతించడానికి, ఆ అనుభూతిని పంచుకోవడానికి నేనెంతగానో వేచియున్నాను. కొంత మంది దీనిని పాటలు పాడడం ద్వారా, పద్యాలను వ్రాయడం ద్వారా లేక చిత్రాలను చిత్రీకరించడం ద్వారా తెలియజేస్తారు, కానీ అలాంటివి ఏవీ నేను చేయలేనని భావించాను. నేను దేవుని మహిమపరచుటకు సరిపడ ఇవ్వగలిగినది నా జీవితమే–"విశ్వాసులకు మాదిరిగా ఉండుట" (1తిమోతి 4:12) అని గ్రహించాను, నా జీవితం క్రీస్తునకు అర్పించాలి. అదే ఆయన అడుగుతారు, మరియు అది మాత్రమే నేను కూడా ఇవ్వగలను.

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది.
భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/10. అనువాద ఆమోదము: 6/10. Translation of *First Presidency Message, July 2011.* Telugu. 09761 421.

# దేవాలయమునకు రండి, మీ దీవెనలను అడగండి

విశ్వాసము • కుటుంబము • ఉపశమనము

*ఇందులోని అంశాలను చదివి, తగినట్లుగా మీరు దర్శించు సహోదరీలతో చర్చించండి. ప్రశ్నలను ఉపయోగించడం ద్వారా మీరు మీ సహోదరీలను బలపరచుటకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేయుటకు సహాయపడగలరు.*

సహోదరీలారా, మనమెంతో ఆశీర్వదింపబడినవారము. రక్షకుడు ఈ సంఘములో ప్రధానభాగముగా నిలిచియున్నారు. మనము జీవించియున్న ప్రవక్తల ద్వారా నడిపించబడుచున్నాము. మనము పరిశుద్ధ గ్రంథములు కలిగియున్నాము. మరియు మనము మన పరలోకపు తండ్రి యొద్దకు చేరుటకు సహాయపడు అవసరమైన విధులను ప్రపంచ వ్యాప్తంగా మనము కలిగియున్న పరిశుద్ధ దేవాలయాల ద్వారా మనము పొందుకోగలుగుతున్నాము.

మనము ముందుగా మనకొరకు దేవాలయమునకు వెళ్తాము. “సిలెస్టియల్ రాజ్యములో మన ఉన్నతస్థితి కొరకు కావలసిన విధులను అందించడమే దేవాలయము యొక్క ప్రాథమిక ఉద్దేశము”[1] అని పన్నెండుమంది అపొస్తులుల కోరములో ఉన్న ఎల్డర్ రాబర్ట్ డి. హేల్స్ గారు ఇలా వివరించారు. దేవాలయ విధులు మన రక్షకుని యొద్దకు మనల్ని నడిపిస్తాయి మరియు యేసు క్రీస్తు ప్రాయశ్చిత్తఃము ద్వారా మనకు వచ్చే దీవెనలను మనకందిస్తాయి. దేవాలయాలు మనుషులకు తెలిసిన గొప్ప విశ్వవిద్యాలయాలు, దేవుని యొక్క సృష్టిని గూర్చి మనకు జ్ఞానమును మరియు తెలివిని అందిస్తాయి. ఎండోమెంటు సూచనలు మర్త్యత్వంలో మన జీవితాలను మనము ఏ విధంగా నిర్వహించుకోవాలో నేర్పిస్తాయి. . . . విధులు మనము ఎలా జీవించాలి అనేందుకు సూచనలను మరియు మనము మన రక్షకుని అడుగుజాడల్లో నడవడం ద్వారా నీతిగా జీవించడానికి చేసే నిబంధనలను కలిగియుంటాయి.”

కాని మన దేవాలయపు సేవ అక్కడితో అంతం కాదు. పన్నెండు మంది అపొస్తులుల కోరము అధ్యక్షులైన, అధ్యక్షులు బాయిడ్ కె. పాకర్ గారు ఇలా బోధించారు: “తెరను దాటి వెళ్ళిన వానికి బదులుగా పనిచేయుచు, మీరు చేసిన నిబంధనలను మీరు పునర్విమర్శించుకోగలరు. దేవుని మందిరముతో నిర్మితమైన గొప్ప ఆత్మీయ దీవెనలతో కూడిన పునఃశక్తి మీతో ఉంటుంది. . . . నిబంధనలు మరియు విధులపై కేంద్రీకరించబడిన దీవెనలను మీరు పరిశుద్ధ దేవాలయములో అడుగవచ్చు.”[2]

దేవాలయమునకు రండి, మళ్ళీ తిరిగి రండి. దేవాలయపు నిబంధనలను చేయడం మరియు పాటించడం మనలను అన్నిటికన్నా గొప్ప దీవెన అయినటువంటి నిత్యజీవము అనే మార్గములో ఉంచుతుంది.

**బార్బరా థాంప్సన్, ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షత్వమందు రెండవ సలహాదారిణి.**

### *లేఖనముల నుండి*

యెషయా 2:3; 1 కొరింథీయులకు 11:11; ప్రకటనలు7:13-15; సిద్ధాంతము మరియు నిబంధనలు 109

### *మన చరిత్ర నుండి*

ప్రవక్త జోసఫ్ గారు ఉపశమన సమాజ సహోదరీల సమావేశాల్లో తరచూ మాట్లాడేవారు. నావూ దేవాలయము నిర్మాణములో ఉన్నప్పుడు ప్రవక్త సహోదరీలకు సిద్ధాంతములను ఉపదేశిస్తూ, దేవాలయ విధుల ద్వారా ఎక్కువ జ్ఞానాన్ని పొందుకోవడానికి వారిని సిద్ధపరిచేవారు. 1842 లో మెర్సి ఫీల్డింగ్ థాంప్సన్‌తో ఎండోమెంటు అనేది “నిన్ను చీకటి నుండి అద్భుతమైన వెలుగులోనికి తీసుకువస్తుందని”[3] ఆయన చెప్పారు.

నావూ దేశమును విడిచి వెళ్ళుచున్నటు వంటి సుమారు 6,000 మంది కడవరి దిన పరిశుద్ధులు దేవాలయపు విధులను పొందారు. అధ్యక్షులు బ్రిగమ్ యంగ్ (1801-77) చెప్పారు, “దేవాలయపు విధులను పొందుకోవడంలో పరిశుద్ధులు వ్యక్తం చేసినటువంటి ఆత్రుత అంత ఎక్కువ, మరియు అదే విధమైన ఆత్రుతతో మనము వారికి నిర్వహించాలి, అందుకని నేను దేవుని యొక్క ఆలయపు పనిలో రాత్రి పగలు నన్ను నేను ఆత్రుతగా అర్పించుకున్నాను, సగటున రోజుకి నేను 4 గంటలకన్నా ఎక్కువగా నిద్రపోయే వాడిని కాదు, అలాగే వారానికి ఒక్కరోజు మాత్రమే ఇంటికి వెళ్ళేవాడిని.”[4] తెలియని ప్రదేశానికి పరిశుద్ధులు తమ పట్టణమును మరియు దేవాలయమును వదిలి వెళ్ళినప్పుడు దేవాలయపు నిబంధనల యొక్క బలము మరియు శక్తి వారిని పటిష్టపరచింది.

**వివరణలు**

1. రాబర్ట్ డి. హేల్స్, “దేవాలయ దీవెనలు,” *లియహోనా*, అక్టో. 2009, 14.
2. బాయిడ్ కె. పాకర్, *పరిశుద్ధ దేవాలయము* (1980), 170, 171.
3. *Teachings of Presidents of the Church: Joseph Smith* (2007), 414.
4. *Teachings of Presidents of the Church: Brigham Young* (1997), 299.


## *నేనేమి చేయగలను?*

1. “దేవాలయమునకు వెళ్ళాలి” అను వారి నిర్ణయములో వారిని బలపరచుటకు నేను దర్శించు వారితో ఏ అనుభవాన్ని నేను పంచుకోవాలి?
2. వ్యక్తిగతంగా దేవాలయము యొక్క దీవెనలను నేను ఎలా పొందగలను?

మరింత సమాచారం కోసం www.reliefsociety.lds.org కు వెళ్ళండి.

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/10. అనువాద ఆమోదము: 6/10. Translation of *Visiting Teaching Message, July 2011*. Telugu. 09767 421.